ప్రజాశక్తి
శనివారం 7 జూన్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



రోడ్లపై చెత్త వేస్తే జరిమానా

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్

రోడ్లపై, ఖాళీ స్థలాల్లో చెత్త వేస్తే జరిమానాలు విధించాలని నగర కమిషనర్ నందన్ సిబ్బందికి సూచించారు. ఇంటింటికి వచ్చే చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ తెలిపారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా 36వ డివిజన్ ఫతేఖాన్ పేట పరిసర ప్రాంతాలలో కమిషనర్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో డ్రెయిను కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులు క్రమం తప్పకుండా జరిగేలా పర్యవేక్షించాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. డ్రెయిను కాలువల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

కరోనాతో ఆందోళన..

- ఆరు పాజిటివ్ కేసులు నమోదు
- ఆయా ప్రాంతాల్లో పరీక్షల నిర్వహణ
- ఆస్పత్రిలో కరోనా బెడ్స్ ఏర్పాటు
- భయపడాల్సిన అవసరం లేదు-ఇన్‌ఛార్జ్ కలెక్టర్

2019లో ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి మరోసారి కనిపిస్తోంది..అక్కడ..ఇక్కడ అంటూ వచ్చిన కరోనా వైరస్ నెల్లూరులో అడుగుపెట్టేసింది...గురువారం వైద్యశాఖ అధికారులు నిర్వహించిన ప్రాథమిక పరీక్షల్లో నెల్లూరు జిల్లాలో ఐదుగురు, తిరుపతి జిల్లా గూడూరులో ఒకరికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. దీంతో ఒక్కసారిగా జిల్లాలో కరోనా భయం నెలకొంది. జలుబు, దగ్గు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. అనుమానంతో పరీక్షలు నిర్వహిస్తే కరోనా బయటపడింది. ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లోనూ, బాధితుల కుటుంబ సభ్యులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఎవరూ ఎలాంటి భయపడాల్సిన అవసరం లేదని, ఇన్‌ఛార్జ్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు. ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు "ప్రజాశక్తి"కి తెలిపారు.



ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కరోనా మాయ రోగం మళ్లీ కనిపిస్తోంది. 2019 నుంచి 2022 వరకు ప్రపంచంలోనూ, దేశంలోనూ, జిల్లాలో కరోనాతో అనేక మంది ప్రాణాలు, ఆస్తులు పోగొట్టుకున్నారు. ఎందరో ప్రముఖులను జిల్లా కోల్పోయింది. లాక్ డౌన్ రోజు, వారాలు, నెలలు సాగాయి. జిల్లా వ్యాప్తంగా అప్పట్లో 3.5 లక్షల మందికి కరోనా సోకింది. అనేక మంది మృత్యువాతపడ్డారు. ప్రజల కళ్ల ముందు ఇంకా కరోనా ఛాయలు కనిపిస్తూనే ఉన్నాయి. తాజాగా జిల్లాలోకి చొరబడింది. ఇటీవల కేరళ నుంచి కొందరు నర్సింగ్ విద్యార్థులు నగరానికి వచ్చారు. వారికి జలుబు, దగ్గు, జ్వరంగా ఉండడంతో పరీక్షలు నిర్వహించుకున్నారు. కరోనా పాజిటివ్‌గా గురువారం రిపోర్టు వచ్చింది. నెల్లూరులోని భక్తవత్సలరెడ్డి నగర్‌లో వృద్ధుడు, వెంకటాచలం మండలం కాకివెల్లి యువకుడు, నెల్లూరు రూరల్‌కు చెందిన మరో యువకుడుకు కరోనా పాజిటివ్‌గా తేలింది. ఇవన్నీ చిన్న చిన్న లక్షణాలు కావడంతో వైద్య అధికారులు వారిని ఇంట్లో ఐసోలేషన్‌లో ఉంచారు. వీరితో కలిసిన వారిని, ఆ చుట్టుపక్కల ఉన్న వ్యక్తులకు శుక్రవారం ఉదయం నుంచి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఎలాంటి అనుమానం ఉన్న పరీక్షలు నిర్వహించుకోవాలని అధికారులు సూచించారు. విషయం తెలిసిన వెంటనే జిల్లా వ్యాప్తంగా కలకలం మొదలైంది. కొందరు భయాందోళనకు గురవుతున్నారు. ఇన్‌ఛార్జ్ కలెక్టర్ కార్తీక్ కలెక్టర్‌తో వైద్యాధికారులు నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో కరోనా ఐసోలేషన్ సెంటర్ ఏర్పాటు చేశారు. అందుకు కావాల్సిన ఏర్పాట్లు చేస్తున్నారు. కరోనా వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

భయపడాల్సిన అవసరం లేదు ..
ఇన్‌ఛార్జ్ కలెక్టర్ కార్తీక్

కరోనా కేసులు ప్రస్తుతం ఆరు నమోదయ్యాయి. అందులో ఒకటి గూడూరులో ఉంది. అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుంది. ప్రస్తుతం కరోనా కేసులు ఉన్న ప్రాంతాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నాం, వారిని కలిసిన వారిని గుర్తిస్తున్నాం. అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం.

పరీక్షలు అందుబాటులో ఉంచండి
డాక్టర్ ఎంవి రమణయ్య

కరోనా వ్యాప్తి చెందుతోన్న సమయంలో కరోనా పరీక్షలు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజారోగ్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎంవి రమణయ్య తెలిపారు. ప్రస్తుతం కరోనా పరీక్షలు, ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల్లో అందుబాటులో లేవని వెంటనే అవకాశం కల్పించాలన్నారు. ప్రజలు అనుమానం వస్తే తప్ప పరీక్షలు నిర్వహించుకోవడం లేదని, ప్రస్తుత ఉన్న పరిస్థితుల్లో సామూహిక ర్యాలీలను నిషేధించాలని, మాస్కులు ధరించాలని, ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని కోరారు. ఇంటింటి జాగ్రత్తలు పాటిస్తే కరోనాను కట్టడి చేయొచ్చన్నారు.

ఉపాధి పనులు పరిశీలన

ప్రజాశక్తి-వింజమూరు

మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పనులను ఏపీడీ బాబురావు ఎంపీడీఓ కట్ట శ్రీనివాసులు తో కలిసి పరిశీలించారు. శుక్రవారం మండలంలోని పెద్దపవని లింగసముద్రం గ్రామాల్లో నాలుగు చోట్ల జరుగుతున్న పనులను పరిశీలించి ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏపీడీ బాబురావు మాట్లాడుతూ ఉదయాన్నే పనికి వచ్చి త్వరగా పని చేసుకుని వెళ్లే విధంగా కూలీలు రావాలని చెప్పారు. ఎండలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి అందుకు తగ్గట్టుగా సమయానికి పనులకు రావాలని తెలియజేశారు. ఫారం పాండ్స్, పశువుల తొట్లు ప్లాంటేషన్ వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ దయాసాగర్,టి ఏ లు,ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి, స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ సాగరబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కొండపైన రూ.80 లక్షలతో నిర్మించిన 5 వసతి గదులు, రూ.2.40 కోట్లతో నిర్మించిన రిటైనింగ్ వాల్, రూ.77 లక్షలతో నిర్మించిన ఎస్ఎస్ క్యూలైన్ పనులను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా కొండ కింద రూ.1,56,50,000 లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి, రూ. 2.65 కోట్లతో డార్మెటరీ హాలు నిర్మాణం, రూ.46.50 లక్షలతో ప్రహరీగోడ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు డీసీ సాగర్ బాబు తెలియజేశారు.

'ఆది శంకర' డ్రీమ్డ్ యూనివర్సిటీ

..రాయలసీమలో తొలి కేంద్రం
..10 శాతం పేద విద్యార్థులకు ఉచితం
..ఛైర్మన్ వంకి పెంచలయ్య

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వంకి పెంచలయ్య

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఆది శంకర ఇంజినీరింగ్ కాలేజీ ఇకపై ఆది శంకర డ్రీమ్డ్ యూనివర్సిటీగా మారనుందని, ఆ సంస్థ ఛైర్మన్ వంకి పెంచలయ్య తెలిపారు. శుక్రవారం నెల్లూరు నగరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఇంజినీరింగ్ కాలేజీల్లో తనకుంటూ ప్రత్యేక స్థానంలో నిలిచిన తమ సంస్థ యూనివర్సిటీగా మార్పు చెందినందన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రాంట్లలో నాలుగు యూనివర్సిటీలకు అనుమతించిందని, అందులో ఆదిశంకర ఒకటన్నారు. 2001 గూడూరు పట్టణంలో కేవలం 180 మంది విద్యార్థులతో ప్రారంభించిన ఆదిశంకర ఇంజినీరింగ్ కాలేజీ 25 సంవత్సరాల కాలంలో దినదినాభివృద్ధి చెందిన నేడు ఎనిమిది వేల మంది విద్యార్థులతో నడుస్తుందన్నారు. విద్యా రంగంలో అనేక ఒడుదుడుకులు వచ్చినా అధికశంకర విద్యార్థులు, తల్లిదండ్రుల నమ్మకం, అధ్యాపకుల కృషితో ఇంతటి స్థాయికి చేరిందని తెలిపారు. తమ సంస్థ తరఫున అనేక శాఖలు నడుస్తున్నాయని, ఇప్పుడు యూనివర్సిటీ హోదా రావడంతో తమపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. తాము విద్యను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ రంగంలోకి వచ్చామన్నారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు దేశ, విదేశాల్లో ఉన్నత విద్యావంతులుగా, కంపెనీల యజమానులుగా కొనసాగుతున్నారని, వారి తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు తీసుకెళుతున్నామన్నారు. యూనివర్సిటీగా మారిన తరువాత మరిన్ని కొత్త కోర్సులు రానున్నాయని, అవి విద్యార్థుల మేధోశక్తి పెంచేలా ఉండనున్నాయన్నారు. ఈ ఏడాది నుంచి కొడవలూరు మండలం, రామన్నపాలెం వద్ద ఆదిశంకర ఇంజినీరింగ్ కాలేజీను ప్రారంభిస్తున్నామన్నారు. ఇక్కడ ఎంసెట్ ద్వారా వచ్చిన విద్యార్థులకు ఇంజినీరింగ్ విద్యనందిస్తామన్నారు. మేనేజ్‌మెంట్ కోటా పది శాతం పేద విద్యార్థులకు ఉచితంగా విద్యనందిస్తామన్నారు. బెంగుళూరులోనూ ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీలను తమ సంస్థ ప్రారంభిస్తుందని తెలిపారు. సమావేశంలో ఆదిశంకర ఎ. రామయ్య, ప్రిన్సిపల్ రాజా మురగాడన్, డీన్ వేణుమాధవ్, ప్రొఫెసర్ బిందు మాత్యూవారి, కె. ధనుంజయ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

'కాకాణి' పోలీసు కస్టడీకి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డిని పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. నెల్లూరు డిఎస్‌పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం 1 గంటలకు కొత్తూరులోని జిల్లా జైలు నుంచి ఆయనను పోలీసులు తీసుకెళ్లారు. మైనింగ్ కేసులో కాకాణి గోవర్ధన్‌రెడ్డి నెల్లూరు జైల్లో ఉన్నారు. గురువారం జిల్లా కోర్టు ఆయనను మూడు రోజుల పోలీస్ కస్టడీకి అప్పగిస్తూ తీర్పు నిచ్చింది. ఈ కేసులో మరిన్ని వివరాలు సేకరించడానికి పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయన ఈనెల 9 వరకు రిమాండ్‌లో ఉన్నారు. బెయిల్ కోసం వేసిన పిటీషన్ సోమవారం విచారణకు రానుంది. జైలు నుంచి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నవ్వుతూ అనుచరులకు అభివాదం చేస్తూ పోలీసు వాహనంలోకి వెళ్లారు. ఆయనను విచారణ నిమిత్తం కృష్ణపట్నం పోలీసు స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం. నెల్లూరు రూరల్ పోలీసులు ఆయనను విచారించనున్నారు.

పోలీసు కస్టడీకి తరలిస్తున్న దృశ్యం

ఎన్‌ఎంఎంఎస్‌కు ఎంపికైన విద్యార్థులు

ప్రజాశక్తి - లింగసముద్రం

జాతీయస్థాయిలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల ప్రతిభ పాటవాలను ప్రోత్సహం చడానికి కేంద్ర ప్రభుత్వం అందించే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు 2024-25 సంవత్స రానికి మండల కేంద్రమైన లింగసముద్రంలోని కమ్మిలెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు యేసుపోగు గ్లోరీ,కె.సి.అక్షయ, దాసరి జబాక్ ఎంపిక య్యారని ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు తెలియజేశారు.వారికి ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు చొప్పున నాలుగు సంవత్సరాల పాటు కేంద్రం అందిస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని ప్రధానోపాధ్యాయులు, పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ,పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

రైతు సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి పునాది

ప్రజాశక్తి - లింగసముద్రం: రైతుల సంక్షేమం ద్వారా రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న నమ్మకంతో ప్రభుత్వం సమగ్రాభివృద్ధికి క్రియాశీలకంగా ముందుకు సాగుతున్నదని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.శుక్రవారం మండలంలోని అన్నెబోయినపల్లి పంచాయతీ పరిధిలోని వెంకటాపేట బ్రాంచ్ వద్ద రూ.75 లక్షల ఓ అండ్ ఎం (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) నిధులతో రాళ్లపాడు ప్రాజెక్టు కాలువలు, రహదారుల పునరుద్ధరణ పనులకు భూమిపూజ నిర్వహించారు.



ఎంఎల్ఎను సత్కరిస్తున్న దృశ్యం

ఈ సందర్భంగా ప్రాజెక్టు కాలువలు 0 నుండి 15 కిలోమీటర్ల దూరం వరకు గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి ముహూర్తపు కొబ్బరి కాయను కొట్టి,స్వయంగా జెసిబి తో జంగిల్ క్లియరెన్స్ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ, రైతుల సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసిందన్నారు.రాళ్లపాడు ప్రాజెక్టు అభివృద్ధికి రూ.75 లక్షలతో పాటు అదనంగా రూ.30 లక్షలు కేటాయించి కాలువల మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో రైతులు అందించాల్సిన సాగునీరు, ప్రజలకు కావలసిన తాగునీటి వనరుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహించారన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం రైతుల సంక్షేమం కోసం నిరంతరాయంగా పనిచేస్తుందన్నారు.జీఓ నెం.నాలుగు నార్త్ కెనాల్ ఫుల్ స్థాయిలో అందుబాటులోకి వస్తుందని సోమశిల ప్రాజెక్టు నుంచి రాళ్లపాడు ప్రాజెక్టు రావాల్సిన 1.5 టీఎంసీల నీరు ఖచ్చితంగా త్వరలోనే సరఫరా అవుతుందని రైతులకు భరోసా ఇచ్చారు..అనంతరం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్థానిక ప్రజలతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు గ్రామస్తులు మేళతాళాలతో, బాణాసంచా కాలుస్తూ గజమాలతో గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాళ్లపాడు ప్రాజెక్టు ఛైర్మన్ వి. వెంకటేశ్వర్లు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, రాళ్లపాడు ప్రాజెక్టు డి ఈ వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు సోంపల్లి మనోహర్, ఎన్ఎంకే రెడ్డి,ఉమ్మనేని సుబ్బారావు, బుచ్చయ్య చౌదరి,ఆల్లం సుబ్బారావు ఏ.వెంకటేశ్వర్లు, ఏ.మాల్యాద్రి,ఎంపీటీ ప్రసాద్, కూటమి నాయకులు, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

పాఠ్యపుస్తకాల పేరుతో వ్యాపారం

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక ఫీజులు వసూళ్లు, పాఠ్యపుస్తకాల పేరుతో వ్యాపారం చేస్తున్న ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసిన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ బృందం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వెన్ను.నరేంద్ర మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని నారాయణ,శ్రీ చైతన్య,ఆక్స్‌ఫర్డ్, జీపీటీ మొదలైన పలు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు తమ ఇష్టానుసారంగా విద్యా సంవత్సరం మొదట్లోనే అధిక ఫీజులు వసూలు చేస్తూ పాఠ్యపుస్తకాలు పాఠశాల వద్ద విచ్చలవిడిగా విక్రయిస్తున్నారన్నారు. కనీసం పాఠశాల భవనాలు పూర్తికాకుండానే అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను, విద్యార్థులను మోసపూరితమైనటువంటి మాటలు చెబుతూ అడ్మిషన్లు నిర్వహిస్తున్నటువంటి పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఈ విధమైనటువంటి దోపిడీలకు పాల్పడితే ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తప్పనిసరిగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కార్తీక్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు శాఖా గ్రంథాలయంలో ఏప్రిల్ 28 నుంచి జూన్ 6 వరకు వేసవి శిక్షణ తరగతులు జరిగాయి. శుక్రవారం విద్యార్థులతో కథలు చదివించడం, చెప్పడం, క్విజ్ పోటీలు ,వ్యాసరచన, డాన్స్ ప్రోగ్రాం, పోయెమ్స్ ,పాటలు పోటీ అనే కార్యక్రమాలు జరిపించడం జరిగింది. జూన్ 6 ముగింపు రోజు 40 రోజులు వేసవి శిక్షణ తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ముఖ్యఅతిథిగా రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ కృష్ణమూర్తి, గ్రంథ పాలకులు నాగరాజు ,సిబ్బంది విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా శిక్షణ తరగతుల్లో పాల్గొన్నందుకు అభినందనలు తెలిపారు.

కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రభుత్వం నిబంధనలు పాటించని ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి పిడిఎస్‌యు డిమాండ్ చేసింది. శుక్రవారం విద్యాశాఖ అధికారిని కలిసిన పిడిఎస్‌యు నాయకులు మాట్లాడుతూ నగరంలో ప్రభుత్వ నిబంధన పాటించకుండా వారి ఇష్టారాజ్యంగా కొన్ని ప్రయివేటు కార్పొరేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. విద్యాశాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండా వ్యవహరించడం సరికాదన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం సునీల్, ఎస్‌కె. షారుఖ్. సభ్యులు. అశోక్‌రెడ్డి. హర్ష ప్రవీణ్. పాల్గొన్నారు

ముందస్తుగా గుర్తిస్తే బ్రెయిన్ ట్యూమర్‌ను జయించొచ్చు

ప్రజాశక్తి-నెల్లూరు : బ్రెయిన్ ట్యూమర్ పై అవగాహన కలిగి, దాన్ని ముందుగానే గుర్తిస్తే ఆ వ్యాధి నుండి సురక్షితంగా బయటపడవచ్చునని మెడికవర్ హాస్పిటల్ న్యూరాలజిస్ట్ డాక్టర్ దినేష్ గంగపట్నం, న్యూరో సర్జన్ డాక్టర్ జే. దీరజ్ సూచించారు. ఈనెల 8వ తేదీ ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వారు బ్రెయిన్ ట్యూమర్ పై ప్రజలకు అవగాహన, వ్యాధి లక్షణాలు, చికిత్స విధానాలపై అవగాహన కల్పించేందుకు మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు. నిత్యం మనం తలనొప్పిని పని ఒత్తిడిగా, మతి మరుపును వయసు ప్రభావంగా, కళ్ళ కనిపించకపోవడాన్ని ఆలసటగా అనుకుంటూ తెలిగ్గా తీసుకుంటుంటాము అయితే ఒక్కో సారి ఈ సాధారణ లక్షణాలే మెదడులోని తీవ్రమైన సమస్యకు సంకేతాలు కావచ్చునని డాక్టర్ దినేష్ గంగపట్నం, డాక్టర్ ధీరజ్ హెచ్చరించారు. ప్రతి ఏడాది జూన్ 8వ ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవాన్ని జరుపుతుంటామని దీని ముఖ్య ఉద్దేశ్యం ఈ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించడమేనని స్పష్టం చేశారు. బ్రెయిన్ ట్యూమర్ వ్యాధి లక్షణాలను ముందుగానే గుర్తించి సకాలంలో చికిత్స అందిస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. సాధారణంగా కనిపించే పై లక్షణాలు విస్మరించవద్దని, ఒక చిన్న స్కానింగ్ మీ ఆరోగ్యాన్ని, భవిష్యత్తును మార్గాలను మెడికవర్ హాస్పిటల్ న్యూరాలజిస్ట్ డాక్టర్ దినేష్ గంగపట్నం, న్యూరో సర్జన్ డాక్టర్ జే. దీరజ్ సూచించారు.

జోహార్లులర్పిస్తున్న నాయకులు

ఘనంగా ఫౌలస్ వర్ధంతి

ప్రజాశక్తి-కందుకూరు: ఉద్యమ జీవితంలో నిరంతరం కమ్యూనిజం ద్వారా బలహీనవర్గాల సమస్యల పరిష్కారం హక్కుల సాధన కోసం పోరాటం చేసిన కమ్యూనిస్టు నాయకుడు ఫౌలస్ అని సిపిఐ నాయకులు అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో సుదర్శ ఫౌలస్ వర్ధంతి కార్యక్రమం సిపిఐ కందుకూరు నియోజకవర్గం కార్యదర్శి బి సురేష్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పోతూరి మాలకొండయ్య హాజరయ్యారు. అనంతరం ఫౌలస్ చిత్రపటానికి సిపిఐ నాయకులు కార్యకర్తలు, ప్రజాసంఘాల నేతలు పూలమాలవేసి నివాళులర్పించి ఆయన ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు.కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆనందమోహన్, ఎస్‌కె హుస్సేన్, ఎం లక్ష్మీనారాయణ, బాల బ్రహ్మచారి, ఉప్పుటూరి మాధవరావు, రామ్మూర్తి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-గుడ్లూరు: గుడ్లూరు లోని ఎర్రన్న గ్రంథాలయంలో విద్యార్థుల కోసం నిర్వహించిన వేసవి శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి గ్రంథ పాలకుడు ఎల్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏప్రిల్ 28 నుంచి జూన్ ఆరో తేదీ వరకు 40 రోజులపాటు విద్యార్థుల శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది కథలు రాయడం చదవడం స్పోకెన్ ఇంగ్లీషు డ్రాయింగ్, క్విజ్ ఆటల పోటీలు, డ్యాన్సు తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి

ప్రజాశక్తి-గుడ్లూరు: వ్యాపారజాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని గుడ్లూరు సర్కిల్ సిఐ జి.మంగారావు అన్నారు. గుడ్లూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మంగారావు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో మొక్కలు నాటే పని నిర్వహిస్తున్నామని అధికారులందరూ సహకరిస్తున్నారన్నారు. గుడ్లూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ వెంకట్రావు మొక్కలు నాటారు. సిబ్బంది పాల్గొన్నారు.

బాలికల కిశోర వికాసంపై అవగాహన

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: బాలికలు, మహిళలు మెరుగుపరచడం అవగాహన పెంపొందించుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత తెలిపారు. మండలంలోని మండి అంగన్వాడీ స్కూల్లో శుక్రవారం కిశోర వికాసంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సునీత మాట్లాడుతూ బాలికలు, మహిళలు ఉజ్వల భవిష్యత్తుకు కిశోర వికాసం ఎంతగానో దోహదపడుతుం దని తెలిపారు. ముఖ్యంగా బాలికలు ఎదుర్కొనే ఇబ్బందులు, బాల్య వివాహాల నివారణ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెప్పారు.కార్యక్రమంలో మహిళాపోలీస్ జ్యోత్స్న, కార్యకర్తలు రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు: త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు బాపట్ల పార్లమెంట్ సభ్యులు, నియోజకవర్గ పరిశీలకులు,ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దైవాజ్ఞను అనుసరించి సమాజ హితం కోసం ప్రతి మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశాన్ని బక్రీద్ మనకు అందిస్తుందని తెలిపారు.

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గం ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ శుభాకాంక్షలు మాజీ ఎంఎల్ఏ బుర్రా మధుసూదన యాదవ్ తెలిపారు. ఇస్లాం ధర్మశాస్త్రం ప్రకారం ధార్మికాచారాలను, బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికి వ్యతిరేకించే ధర్మ సంస్థాపన కోసం పేదల ఉద్ధరణకు యుగపురుషుడు ఇబ్రహీం ఖలీలుల్లా జీవితంలో చేసిన త్యాగాలకు ప్రతీకగా ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ముస్లిం సోదరి సోదరుమణులకు బుర్రా బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా శ్రీ సీతారామ స్వామి వార్షికోత్సవం

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు మండలం కోవూరు పంచాయతీ పరిధిలోని వలేటివారిపాలెం గ్రామంలో ఉన్న శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో వార్షికోత్సవ మహోత్సవం శుక్రవారం ఎంతో వైభవంగా జరిగింది. కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో సాంస్కృతిక విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్ని రోశయ్య , రమణయ్య ,ఇతర పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ తరఫున ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు

పూజలు చేస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

8న సీనియర్ సిటిజన్స్‌కు యోగా

ప్రజాశక్తి-నెల్లూరు : ఈ నెల 8 వ తేదీ ఆదివారం ప్రత్యేకంగా సీనియర్ సిటిజన్స్ కు యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని కలెక్టర్ కొల్లాటర్ల కార్తీక్ తెలిపారు.శుక్రవారం ఆయన జిల్లా అధికారులు, ఎంపీడీఓ లు,మునిసిపల్ కమిషనర్ లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఆదివారం నెల్లూరు,కావలి,ఆత్మకూరు లలో నిర్వహిస్తున్నామని, నగరంలోని చిల్డ్రన్ పార్క్ , ఏసి సుబ్బారెడ్డి స్టేడియం,రామచంద్ర మిషన్ లలో జరుగుతుందని వాకర్స్ అసోసియేషన్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్స్ తో సంప్రదించి ఎక్కువ మంది హాజరయ్యేవిధంగా చూడాలని మునిసిపల్,స్పోర్ట్స్ అధికారులకు కలెక్టర్ సూచించారు.

ట్యాంపరింగ్‌పై కళాశాలలో విచారణ

ప్రజాశక్తి-కందుకూరు: ఇంటర్మీడియేట్ పరీక్షల్లో కందుకూరు గాయత్రి జూనియర్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థుల జవాబుపత్రాలు ట్యాంపరింగ్ జరిగిన విషయం తెలిసిందే. దీనిపై ఇంటర్ బోర్డు విచారణ కమిటీని నియమించింది. పరీక్ష కేంద్ర మైన శ్రీవికాస జూనియర్ కళాశాలలో కమిటీ విచారణ చేపట్టింది. విచారణాధికారిగా నియమితులైన బోర్డు డిప్యూటీ సెక్రటరీ జయలక్ష్మి కళాశాల యాజమాన్యాన్ని, ఇన్విజిలేటర్లను విచారించారు. బాధిత విద్యార్థులైన ఎం.అనిల్ బాబు, తన్నీరు సాయితేజస్విని, తల్లిదండ్రులను, గాయత్రి కళాశాల యాజమాన్యం నుంచి స్టేట్ మెంట్ తీసుకున్నారు. ఈ కళాశాలకు చెందిన ఇషాక్, ప్రజ్ఞ అనే విద్యార్థుల కూడా మార్కులు తగ్గాయని, తమ జవాబుపత్రాలు కూడా ట్యాంపరింగ్ ఉంటాయనే అనుమానం ఉందని వారి తల్లిదండ్రులు విచారణ బృందానికి ఫిర్యాదు చేశారు.

నేడు మంత్రి ఆనం రాక

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు పట్టణంలోని శ్రీ అంకమ్మ తల్లి దేవాలయం వద్ద నూతనంగా నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్ పనులకు శంకుస్థాపన చేయడానికి శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వస్తున్నారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆహ్వానం మేరకు మంత్రి రామ నారాయణ రెడ్డి వస్తున్నారు. గత నెల 24వ తేదీన అంకమ్మ దేవాలయం వద్ద ఉన్న స్థలాన్ని వేలం ద్వారా గడువు నిర్మాణానికి కేటాయించడం జరిగింది. ఆ మేరకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడానికి రామనారాయణరెడ్డి వస్తున్నారు. ఇదే సందర్భంలో కందుకూరు ఆర్టీసీ డిపోలోని స్థలాన్ని లీజుకి తీసుకున్న పిడికిటి వెంకటేశ్వర్లు కూడా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి మంత్రి చేతుల మీదుగా భూమి పూజ చేయించడానికి ఏర్పాట్లు చేశారు.

చట్టాన్ని అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదు..

ప్రజాశక్తి-నెల్లూరు: నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరించినా.. చట్టాన్ని అతిక్రమించినా వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నగర డిఎస్‌పి పి.సింధుప్రియ హెచ్చరించారు. శుక్రవారం ఎస్‌పి జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు స్థానిక సంతపేట పరిధిలోని బుజ్జమ్మ రేవు ప్రాంతంలో ఆమె ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది కార్డన్ సర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రాంతంలోని ప్రతి ఇంటిని నిశితంగా తనిఖీలు చేశారు. ఈ సమయంలో సరైన ధ్రువపత్రాలు లేని 45 వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. ఈ సమయంలో ఆ ప్రాంతంలో 'కింగ్ ఆఫ్ ది బుజ్జమ్మ రేవు' అన్న పేరుతో ఏర్పాటు చేసి ఉన్న ఫ్లెక్సీని తొలగించడంతోపాటు దానిపై ఉన్న ఫోటోలకు సంబంధించిన వ్యక్తులను స్థానిక పోలీసు స్టేషనుకు పిలిపించి తిరిగి ఇటువంటి ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించాలని పోలీసు సిబ్బందికి సూచన చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ బుజ్జమ్మ రేవు ప్రాంతంలో కొందరు వ్యక్తులు, యువకులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, బహిరంగ మద్యసేవనం, పేకాట వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు పక్కా సమాచారం రావడంతో, నగరంలోని పోలీసు సిబ్బందితో ఈ తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతం అంతా డ్రోన్ కెమెరా సహాయంతో తనిఖీలు చేస్తున్నామని, ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు గుర్తించినా, తెలిసినా ఉపేక్షించేది లేదన్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో బహిరంగ మద్యపానసేవనం చేస్తున్న ఐదు మందిపై కేసు నమోదు చేసినట్లు గుర్తు చేశారు. ఈ తనిఖీలో సంతపేట పోలీసు స్టేషన్ సిఐ దశరథరామారావు, ఎస్ఐ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎస్‌పి పి.సింధుప్రియ

ప్లాన్ ప్రకారమే భవన నిర్మాణాలు జరగాలి

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అనుమతుల మేరకు మాత్రమే భవనాల నిర్మాణాలు జరిగేలా చూడాలని సచివాలయ ప్లానింగ్ అండ్ రెగ్యులైజేషన్ కార్యదర్శులని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.

నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్ : నిషేధిత ప్లాస్టిక్ విక్రయించిన వినియోగించిన కఠిన చర్యలు తీసుకుంటామని కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ చైతన్య హెచ్చరించారు. పనుల పర్యవేక్షణలో భాగంగా శుక్రవారం 17వ వార్డు ఆకుతోట సచివాలయ ప్రదేశంలో పర్యటించారు. ప్రధాన రహదారి పక్కన ఆకతాయిలు చెట్లకు నిప్పంటించారన్న సమాచారంతో వెంటనే సిబ్బందిని అలర్ట్ చేసి మంటలను ఆర్పించి వేశారు.

ఎరువులను మోతాదులో వాడాలి

ప్రజాశక్తి-బిట్రగుంట : రైతులు వ్యవసాయాధికారుల సూచనల మేరకు తగిన మోతాదులో ఎరువులను వాడాలని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ సైంటిస్ట్ నాగేశ్వరరావు అన్నారు. వికసిత్ భారత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాగులవరం గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సైంటిస్ట్ నాగేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో కెవికె సైంటిస్ట్ లోకేష్, ఇఫ్కో జిల్లా కోఆర్డినేటర్ లక్ష్మీనారాయణ, జిల్లా వనరుల కేంద్రం అగ్రికల్చర్ ఆఫీసర్ మధురిమ, వ్యవసాయ అధికారిణి విజయలక్ష్మి పాల్గొన్నారు.

అంబేద్కర్ భవనంలో పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి : శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనాన్ని సోషల్ వెల్ఫేర్ అధికారిణి ఆదిలక్ష్మి శుక్రవారం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా బెజవాడ బాల గురవయ్య మే 13న నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్ఎ కాకర్ల సురేష్ కొండాయపాలెం పంచాయతీలో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభంకు వచ్చిన వారికి వినతిపత్రం అందజేశారు. దాంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోషల్ వెల్ఫేర్ శాఖకు సంబంధించి స్థానిక ఎఎస్‌డబ్ల్యూఒ కె.ఆదిలక్ష్మి శిథిలావస్థలో ఉన్న అంబేద్కర్ భవనాన్ని పరిశీలించి నివేదికలను సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో కన్నె మరకల పెంచలయ్య, యు. గురవయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేరాళ్లను తొలగించారని ఫిర్యాదు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : అనుముసముద్రం గ్రామంలో సర్వేయర్ వేసిన రాళ్లను తొలగించారని గ్రామస్తులు గరికపాటి లచ్చయ్య తదితరులు తహశీల్దారు జి.వెంకటేశ్వర్లుకు అర్జీని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుముసముద్రం గ్రామంలో సర్వేనెంబర్ 874/1లో 6-55 సెంట్ల మెట్ట భూమి కలిగి ఉన్నాము. ఈ భూమిని తమ కుటుంబం మూడు తరాలుగా అనుభవిస్తున్నామని తెలిపారు. తమ భూమి భాగస్వాములైన ముగ్గురం హద్దులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ సర్వేయర్‌ను ఏర్పాటు చేసుకుని కొలతలు వేయించి హద్దురాలను నాటించుకున్నామన్నారు. కానీ ఇదంతా తప్పు అని గ్రామనత్తం భూమిలో ఉండేవారు ఆ హద్దురాళ్ళను తొలగించారు కావున ఈ విషయాన్ని పరిశీలించి, నాటిన హద్దురాళ్ళను యథా స్థానంలో ఏర్పాటు చేయాలని ఆ ఊరి గ్రామస్తులైన కప్పల శంకరయ్య, కప్పల హజర్తయ్యా తదితరులు కోరుకుంటున్నారు.

రేషన్ దుకాణాల సమస్యపై స్పందన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలో గత ప్రభుత్వం ఎండియు ఇంటింటికి రేషన్ సరుకులు పంపిణీ చేస్తూ ఉండగా, నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఆ వ్యవస్థను రద్దు చేయడంతో మండలంలోని కొన్ని మజారా గ్రామాలు తీవ్ర అసౌకర్యానికి గురవుతూ ఉన్నాయని చౌక దుకాణాలను పెంచాలన్న శీర్షికతో వార్తకు అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా తహశీల్దారు జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అలా సమస్యలు ఎదుర్కొన్న మజారా గ్రామాల రేషన్ డీలర్లు నిర్ణీత సమయంలో ఏర్పాటు చేసి, కొద్ది రోజులు ఆయా గ్రామాలకు వెళ్లి రేషన్ ఇచ్చే ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. డిఎస్ఓకు ఫోన్ చేసి, అడుగగా ఆ అధికారి కూడా తగిన ఏర్పాట్లు తహశీల్దారు చేస్తారని తెలియజేశారు.

ఫ్లెక్సీలు తొలగింపు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేట క్రాస్ రోడ్డు దగ్గర జరిగిన ప్రమాద ప్రదేశంలో ఉన్న బోర్డు, ఏఎస్ పేట నుంచి వాహనాలు కనపడకుండా అడ్డంకిగా ఉన్నదని తెలియ జేయడంతో స్పందించిన ఆర్డీఓ. వెనువెంటనే ఆత్మకూరు లోని సంబంధిత అధికారులు, కమిషనర్‌కు ఫోన్ ద్వారా ఆ ఫ్లెక్సీలను తొలగించమని చెప్పడంతో, ఆత్మకూరు లోని అధికారులు వెంటనే ఆ ఫ్లెక్సీలు తొలగించడంతో అడ్డంకి తొలగిందని, ఆత్మకూరు ఆర్డీఓకు ధన్యవాదాలు తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన స్పెషల్ గ్రీవెన్స్ డే సందర్భంగా మండల కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్బాషా, తదితర టిడిపి నాయకులు సమస్యను తెలియజేశారు.

శారీరక వ్యాయామంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-కోవూరు : కిశోర బాలికలు శారీరక వ్యాయామంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. కోవూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ఇనమడుగు అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం కిశోర బాలికలకు వ్యాయామం, క్రీడలు, ఆటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి కృష్ణమ్మ కౌమార దశలో ఉన్న బాలికలకు పలు సూచనలు చేశారు. మహిళా సంరక్షణ కార్యదర్శి రాజకుమారి, లలిత, అంగన్వాడీలున్నారు.

పిచ్చి మొక్కలు తొలగింపు

ప్రజాశక్తి-బిట్రగుంట : విశ్వనాథరావుపేట పంచాయతీ ఇబ్రహీంపేట ఉన్న జామియా మసీదుకు సంబంధించిన ముస్లిం సోదరుల సమాధిలో మొలచిన పిచ్చి మొక్కలను శుక్రవారం బీఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో షమీవుల్లా శుభ్రం చేశారు. కార్యక్రమంలో దస్త్రీరు శ్రీధర్, బిట్ర రమేష్, తదితరులున్నారు.

మధ్యాహ్న భోజనం రుచిగా ఉండాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : ప్రభుత్వ బడి పిల్లలకు అందించే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం రుచిగా, శుచిగా ఉండాలని మండల విద్యాశాఖ అధికారి-2 పాతపాటి వెంకటరత్నం అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం మండలం డివిఎల్‌ఎన్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకులకు శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రిసోర్స్ పర్సన్ గండికోట సుధీర్ కుమార్, సునీత, రేవతి, శీనమ్మ మధ్యాహ్న భోజన నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో డివిఎల్‌ఎన్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల కేశవులు, ఉపాధ్యాయులు మస్తాన్, సీతారాంలు, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

ప్రజాశక్తి-కోవూరు : సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగులు తమకు కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని ఎంపిడిఒ శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరు మండలంలోని పడుగుపాడు, కోవూరులోని సచివాలయాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయాల వారీగా పనితీరుపై సమీక్షించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి- లింగసముద్రం : మండల కేంద్రమైన లింగసముద్రంలోని కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994 - 99పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. శుక్రవారం ఉదయం నుండి పాఠశాల కు పూర్వ విద్యార్థులు రావడంతో పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం మధ్య కార్యక్రమం విజయవంతంగా నిర్వహించుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాఠశాలలో చదువుకున్న సమయంలో విద్య నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మైలా ప్రసాద్‌నాయుడు, మహేందర్, బత్తుమంతల ఓంకారం, గంగోలు మాధవ, కొమ్మి చిరంజీవి, మద్దెల ప్రతాప్, అంగులూరి జయసుధ, కిలారి అమరావతి, కృష్ణవేణి పాల్గొన్నారు.

ఏఐటియుసిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు నగరం : నగరంలోని సిపిఐ కార్యాలయంలో, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య సమక్షంలో సుమారు 40 మంది ఆటో కార్మికులు శుక్రవారం ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దామా అంకయ్య మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకు కిషోర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షానవాజ్, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు హజీక్ అఫ్రాద్, మహిళా సంఘం నాయకురాలు శశిధ, ఆటో కార్మిక కమిటీ గౌరవ అధ్యక్షులుగా వాహనాల మధు, ప్రసాద్, సునీల్, రెహమాన్, అంజయ్య, కొండయ్య, ముస్తఫా, షాకీర్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

ఆక్స్‌ఫర్డ్ స్కూల్ అణిముత్యాలు

ప్రజాశక్తి-కందుకూరు : పదవతరగతి పరీక్ష ఫలితాలను ఆధారంగా చేసుకుని షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డ్‌కు కందుకూరు మండల పరిధిలో మొత్తం ఎనిమిది మందిని ఎంపిక చేయగా వారిలో 5 మంది విద్యార్థులు కందుకూరు ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు ఎంపిక అవడం విశేషం. ఈ సందర్భంగా ఆ విద్యార్థులకు రూ.20వేల నగదు, మెడల్, ప్రశంసాపత్రం అందజేస్తారు. ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు అభినందించారు.

రూ.50లక్షల ఆర్థికసాయం

ప్రజాశక్తి-కావలి

ఇటీవల కాలంలో జమ్మూకాశ్మీర్‌లో విహారయాత్రకు వెళ్లి పహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన కావలికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మధుసూదన్ రావు కుటుంబాన్ని పరామర్శించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచనల మేరకు వ్యక్తిగతంగా రూ.50లక్షల ఆర్థిక సాయం అందించినట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శుక్రవారం కావలికి వచ్చిన మంత్రి కందుల దుర్గేష్, టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ కలిసి మధుసూదన్ కుటుంబీకులను కలిశారు. ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తామని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మధుసూదన్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. కష్టాల్లో ఉన్న కుటుంబానికి జనసేన అండగా ఉంటుందని భరోసా నిచ్చారు. ఈ సందర్భంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా 8వ తరగతి చదువుతున్న మధుసూదన్ కొడుకుకి రూ.22.50 లక్షలు, ఇంటర్మీడియట్ చదువుతున్న కూతురుకి రూ.22.50 లక్షలు, ఆయన తల్లిదండ్రులకు రూ.5 లక్షలు ఆర్థికసాయం ప్రకటించగా తాము నేరుగా అందజేయడం జరిగిందని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నాడు ఈ ఘటన తెలిసిన వెంటనే డిప్యూటీ సిఎం, జనసేనాని పవన్ కళ్యాణ్ చలించి పోయారని తెలిపారు. ఈ క్రమంలో మధుసూదన్ కుటుంబాన్ని ఆదుకోవాలని తమ నాయకుడు పవన్ కళ్యాణ్ నిర్ణయించిన నేపథ్యంలో తాము కావలికి వచ్చి స్వయంగా కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పినట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ సహాయ సహకారాలు ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఎవరైనా కష్టాల్లో ఉన్నారని తెలిస్తే సాయం చేసేందుకు వెనకాడని మనస్తత్వం తమ అధినేత పవన్ కళ్యాణ్ ది అన్నారు. ఇప్పటికే ఇబ్బంది పడుతున్న రైతులకు, ఆత్మహత్య చేసుకున్న రైతులకు రూ.లక్ష చొప్పున సాయం చేసిన తమ నాయకుడు పవన్ కళ్యాణ్, ఇప్పుడు ఉగ్రవాదుల దాడిలో అన్యాయంగా బలైన మధుసూదన్ కుటుంబాన్ని నిలబెట్టాలని నిర్ణయించి వ్యక్తిగతంగా ఆర్థికసాయం అందించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. తండ్రి లేడు, ఇంటికి పెద్దదిక్కు లేడన్న బాధ చిన్నారులకు కలగకుండా ఎల్లవేళలా ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. చిన్న కార్యకర్త మొదలుకొని రాష్ట్రస్థాయి నాయకుల వరకు సైతం ఏ సహకారం కావాలన్నా పార్టీ తరఫున అండదండలుగా నిలబడతామన్న ధైర్యాన్ని మంత్రి దుర్గేష్ కల్పించారు. కార్యక్రమంలో కావలి ఆర్.డి.ఒ. ఎం. సన్నీవంశీకృష్ణ, జనసేన జిల్లా కార్యదర్శి సమ్మును వెంకట సుబ్బయ్య, కావలి నియోజక వర్గ ఇంచార్జి ఆళహరి సుధాకర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

మధుసూదన్‌రావు కుటుంబానికి చెక్కు అందజేసిన మంత్రి కందుల దుర్గేష్

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-మర్రిపాడు

నాలుగు దశాబ్దాల క్రితం కలసి చదువుకున్న విద్యార్థులంతా ఒక్కచోట కలుసుకున్నారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి తమ ఎదుగుదలకు దోహదం చేసిన గురువులను సన్మానించారు. ఇందుకు నెల్లూరులోని ఓ ప్రయివేట్ హోటల్ వేదికైంది. మండలంలోని కంపసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985-86లో పదో తరగతి చదివిన విద్యార్థులు నాలుగు దశాబ్దాల అనంతరం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. సుమారు 30మంది పూర్వ విద్యార్థులు కలుసుకోవడంతో వారు ఆనందంతో మునిగిపోయారు. చిన్ననాటి అనుభూతులు, జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 సంవత్సరాల తరువాత ఆత్మీయ సమ్మేళనం ద్వారా ఆనాటి మిత్రులను కలుసుకోవడం ఆనందంగా ఉందని, తమకు విద్య నేర్పిన నలుగురు గురులను సన్మానించుకోవడం మరింత సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. ఉద్యోగ, వ్యాపారరీత్యా ఎక్కడెక్కడో స్థిరపడిన వాళ్లమంతా ఈ ఆత్మీయ సమ్మేళనం ద్వారా కలుసుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. తమను ఇంతటి వారిని చేసిన పాఠశాల అభివృద్ధి కోసం తమవంతుగా ఏ సహాయమైనా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, పాఠశాల అభివృద్ధి కోసం ఓ కమిటీని ఏర్పాటు చేసుకున్నట్లు ప్రకటించారు. నాలుగు దశాబ్దాల అనంతరం ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసిన తమ తోటి మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని, అలాగే మనమందరం పాఠశాల కోసం కమిటీగా ఏర్పడి అభివృద్ధికి బాటలు వేసేందుకు నిలవడం ఆనందంగా ఉందన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం దృశ్యం

అవార్డులకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-అనంతసాగరం : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డ్స్ 2025కు శాంతినికేతన్ విద్యార్థినీలు ఎంపికయ్యారు. బి లహరి అనంతసాగరం, సిహెచ్ అనన్యకొత్తపల్లి, పి.పూజిత ముస్తాపురం, కె మహిత చిలకలమర్రి, ఎస్ జీవిత కామిరెడ్డిపాడు, వీరు జూన్ 9న జరిగే బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందుకుంటారు. విద్యార్థినిలను శాంతినికేతన్ స్కూల్ కరస్పాండెంట్ జి.ప్రభాకర్, డైరెక్టర్స్ పి.నరసింహులు, ఎస్‌కె.కరీం, ప్రధానోపాధ్యాయురాలు ఎం.భువనేశ్వరి, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యుత్‌షాక్‌తో మహిళకు గాయాలు

ప్రజాశక్తి-ఉదయగిరి

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంకు రాగిపాటి నరసమ్మ 60 మహిళ పొంచి ఉన్న ట్రాన్స్‌ఫర్ తగిలి ప్రమాదంకు గురై పరిస్థితి విషమంగా మారిన ఘటన ఉదయగిరిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. రాగిపాటి నరసమ్మ మాసాయిపేట గ్రామ వాసిని ఆమె ఉదయగిరిలో నాలుగు ఇళ్లల్లో పని చేసుకుంటూ జీవనం గడుస్తుందన్నారు. ఆమెకు ఇద్దరు కూతుర్లు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆమె జీవన అవసరం కోసం ఉదయగిరికి వచ్చి నలుగు ఇండ్లలో పాచి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుందన్నారు. ఈ సందర్భంగా పనులు ముగించుకుని మధ్యాహ్నం ఇంటికి వెళ్లే క్రమంలో పొంచి ఉన్న ట్రాన్సారం దగ్గరకు జారడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆమెను వైద్యం కోసం స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అనంతరం వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం నెల్లూరు మహిళ వార్డు గల ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై స్థానికులు ప్రజా సంఘ నాయకులు విద్యుత్ అధికారుల నిర్లక్ష్య ధోరణిపై మండిపడుతున్నారు. గత నెల క్రితం ఆనకట్ట సమీపంలో రెండు ట్రాన్స్ఫర్లు ప్రమాదాలకు గురై ప్రజల ప్రాణాలకు ముప్పు ఉందని తెలిపిన ఈ ఘటన జరిగేంతవరకు పట్టించుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జన విజ్ఞానవేదిక నాయకులు ముందస్తు హెచ్చరికలు చేసిన పట్టించుకోకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాణాప్రాయం జరిగేంతవరకు విద్యుత్ అధికారులు పట్టించుకోవడం విడ్డూరంగా ఉందని పలువురు విద్యుత్ శాఖపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారుల స్పందించి మరల ఇలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు చేపట్టాలన్నారు.

స్పెషల్ ఆధార్‌క్యాంపు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎస్.టి.లకు స్పెషల్ ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ పి.ప్రసన్నకుమారి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో ఈ ప్రత్యేక ఆధార్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని, 9వ తేదీ అనమసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని సచివాలయంలో అనుమసముద్రం, కొండమీద కొండూరు, కుప్పూర్ పాడు గ్రామాలకు సంబంధించిన వారు, పదవ తేదీ ఎఎస్‌పేట సచివాలయం 1లో ఎఎస్‌పేట, గుడిపాడు, చౌట భీమవరం గ్రామాల్లోని గిరిజనులు, 11వ తేదీ జమ్మవరం గ్రామ సచివాలయ పరిధిలోని జమ్మవరం, గుంపర్లపాడు గ్రామాలకు సంబంధించిన గిరిజనులు, 12వ తేదీ రాజవోలు గ్రామ సచివాలయంలో రాజవోలు, దూబగుంట, పొనుగోడు గ్రామాలకు సంబంధించిన వారు, 13వ తేదీ శ్రీకొలను గ్రామ సచివాలయ పరిధిలో హసనాపురం, శ్రీకొలను గ్రామ పంచాయతీలకు జరుగుతుందన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి

పిఎంజె బంగారం షాపు ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు

దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రియమైన ఫైన్ జ్యువెల్లరీ బ్రాండ్ అయినటువంటి పిఎంజె జ్యువెల్స్ ఆధ్వర్యంలో నెల్లూరులో తన కొత్త షోరూమ్‌ను ప్రారంభించింది. ఈ అవుట్‌లెట్‌ను నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో పిఎంజె జ్యువెల్స్ ఆంధ్రా బిజినెస్ హెడ్ హైదర్ అలీ, పిఎంజె జ్యువెల్స్ క్లస్టర్ మేనేజర్ అరవింద్ కుమార్, పిఎంజె జ్యువెల్స్ నెల్లూరు స్టోర్ హెడ్ ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ ఎలైట్ షోరూమ్ విశ్వసనీయ పిఎంజె కస్టమర్లతో నిండిపోయి, ఈ ప్రారంభోత్సవానికి ఉత్సాహాన్ని జోడించారు. నెల్లూరు, చుట్టుపక్కల ఉన్న కస్టమర్ల విభిన్న అభిరుచులకు అనుగుణంగా స్టోర్‌ను అద్భుతంగా రూపొందించారు. ముఖ్యంగా వజ్రాలు, బంగారం విలువైన మణిరత్నాలతో విస్తృత శ్రేణి డిజైన్‌లను అందిస్తుంది. ఈ సందర్భంగా నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తన ఆలోచనలను పంచుకుంటూ నెల్లూరులో పిఎంజె జ్యువెల్స్ విస్తరణను చూడటం ఆనందంగా ఉందన్నారు. నాణ్యత, చేతిపనులపై వారి నిబద్ధత ప్రశంసనీయం, అంతేకాకుండా ఈ కొత్త స్టోర్ నెల్లూరు, చుట్టుపక్కల ప్రజలకు అద్భుతమైన ఆభరణాల షాపింగ్ అనుభవాన్ని మరింత పెంచుతుందని తాను నమ్ముతున్నానని తెలిపారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-వింజమూరు

వింజమూరు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ శేగు సతీష్, శేగు సుబ్బారావు, నిర్మల కుటుంబ సభ్యుల దాతృత్వంతో శుక్రవారం వింజమూరులోని వైఆర్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన శంకర నేత్రాలయ వారి ఉచిత కంటి శిబిరాన్ని ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన అనంతరం ప్రార్థనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ మాట్లాడుతూ నియోజకవర్గానికి శ్రీమంతులు అవసరమని తెలిపారు. శేగు వెంకటేశ్వర్లు ధనలక్ష్మిల జ్ఞాపకార్థంతో శేగు సుబ్బారావు నిర్మలాదేవి, శేగు సతీష్ వారి ఆధ్వర్యంలో చేస్తున్న ఈ కార్యక్రమాన్ని కొనియాడారు. ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఉదయగిరి నియోజకవర్గం లోని గ్రామీణ ప్రాంతంలో ప్రపంచ ప్రఖ్యాత శంకర నేత్రాలయ ఈ రకమైన ఉచిత కంటి శిబిరాన్ని నిర్వహించడం వృద్ధులకు, పేద ప్రజలకు గొప్ప సహాయమన్నారు. మొబైల్ ఆపరేషన్ థియేటర్లలో దష్టిని తనిఖీ చేయడం, అక్కడికక్కడే శస్త్రచికిత్సలు చేయడం భారతదేశంలోని ఆధునిక వైద్య సాంకేతికతకు నిదర్శనమన్నారు. అనంతరం శేగు సుబ్బారావు, వైద్య శిబిరం దాత మాట్లాడుతూ పుట్టిన ఊరికి కొన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి వారి కుటుంబానికి ఒక గొప్ప అవకాశం అని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. వైద్య శిబిరం ప్రధాన నిర్వాహకుడు యల్లాల రఘురామిరెడ్డి మాట్లాడుతూ, కంటి శిబిరం జూన్ 6 నుండి జూన్ 14 వరకు కొనసాగుతుందని, ప్రజల ఆదరణ, అవసరం ఎక్కువ ఉంటే మరిన్ని రోజులు ఈ కంటి శిబిరాన్ని కొనసాగిస్తామని తెలిపారు. శంకర్ నేత్రాలయ ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ రంజిత్ మాట్లాడుతూ అధునాతన కంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగివున్న మొబైల్ వాహనాల ఆపరేషన్ థియేటర్ల ద్వారా అవసరమైన వారికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు అక్కడికక్కడే చేయబడతాయని తెలిపారు. కనుక మెట్టప్రాంత వాసులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ వై.వి రామిరెడ్డి ప్రజాప్రతినిధులు వనిపెంట సుబ్బారెడ్డి, గణపం బాలకృష్ణారెడ్డి, గురిజాల వెంకట రమణయ్య, డాక్టర్ మాసిలమని, నల్లగొండ్ల సజన, గొంగటి రఘునాథరెడ్డి, చల్ల వెంకటేశ్వర్లు యాదవ్,గూడా నరసారెడ్డి, కోడూరు నాగిరెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, వై ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మనాభం తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘంకు చెందిన ఉపాధ్యాయులు వెంగయ్య, శ్రీనివాసులు, తిరుపాలు, కొండా రెడ్డి, చలమయ్య, సుబ్బారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, భోజనపు గోపి నిర్వాహక బృందంగా పనిచేశారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్

కోలా కమలేష్ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-కావలి : దివంగత కావలి జనసేన నాయకులు కోలా కమలేష్ అకాల మరణం సందర్భంగా శుక్రవారం ఆంధ్రప్రదేశ్ టిడ్కో చైర్మన్ మరియు జనసేన పార్టీ స్టేట్ క్రమశిక్షణ చైర్మన్ వేములపాటి. అజయ్ కుమార్ వారి ఇంటికి వెళ్లి, పరామర్శించారు. జనసేన పార్టీ ఎప్పుడు కోలా. కమలేష్ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో జనసేన స్టేట్, జిల్లా నాయకులు, కావలి నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.

జూలై 9న కార్మికసమ్మె

ప్రజాశక్తి-గుడ్లూరు రూరల్

4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, 8 గంటల పనిని సాధించుకోవాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ జూలై 9వ తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని, సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని, అంగన్‌వాడీ తెట్టు సెక్టార్, గుడ్లూరు టు సెక్టార్ జనరల్ బాడీ సమావేశాలు జరిగాయి. అనంతరం గుడ్లూరు టు సెక్టార్లో, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులుగా, సుమతి అమర గీత, 11 మందితో, తెట్టు సెక్టార్ అధ్యక్ష కార్యదర్శులుగా, చేవూరు వరలక్ష్మి, కొమరగిరి సునీత, 11 మందితో కమిటీ ఏర్పడింది. కార్యక్రమంలో పర్రే తిరుపతమ్మ, ఆదిలక్ష్మి, పాటి కృష్ణకుమారి, పద్మశ్రీ, శివ లీల, ఝాన్సీ, ప్రసన్న, కొండమ్మ, చిన్నమ్మాయి, చిలకల మీనా తదితరులున్నారు.

టీబీ వ్యాధిపై అవగాహన పెంచాలి

ప్రజాశక్తి-కోవూరు

వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రస్తుతం ఈ సీజన్లో వచ్చే వ్యాధులపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేలా తగు చొరవ తీసుకోవాలని టీబీ, క్షయ, ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ ఎస్కే ఖాదర్వ అన్నారు. ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, వేగూరు గ్రామంలో ఉన్న హెల్త్ వెల్నెస్ సెంటర్‌ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి టీబీ ముక్తి భారత్ అభియాన్ వంద రోజుల ప్రోగ్రామ్లో భాగంగా ఈ ఆకస్మిక పరిశీలన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, సామాజిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు సంబంధించి స్క్రీనింగ్ చేసి టీబీ లక్షణాలు సోకి ఉన్నట్లయితే వారికి గళ్ల పరీక్షలు, ఛాతీ ఎక్స్‌రేలు తీసి వారికి టీబీ సోకి ఉంటే సరైన చికిత్స అందించాలన్నారు. ముఖ్యంగా సచివాలయం, సబ్ సెంటర్ వారీగా ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఎక్స్ ఎల్ షీట్లో ఎస్ అని ఇచ్చిన వారికి డోర్ టు డోర్ స్క్రీనింగ్ చేసి ఆశా ద్వారా గళ్ల పరీక్షకు ఆర్టిఫిసియార్ పంపాలన్నారు. ఈ టీబీ లక్షణాలు లేని వారిని ఎక్స్‌రేకు పంపాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎఫీపీ ప్రోగ్రామ్లో కూఅ స్క్రీనింగ్ చేసి గళ్ల పరీక్షకు పంపాలన్నారు. ప్రధానంగా గత ఐదు సంవత్సరాల్లో టీబీ మందులు వాడిన వారు. బీఎం 1.18 కన్నా తక్కువ ఉన్నవారు సుగర్ వ్యాధి గ్రస్తులు, మద్యపానం, దూమపానం అలవాటు ఉన్నవారు. 60 సంవత్సరాల పైబడిన వారిని గుర్తించి ఈ స్క్రీనింగ్ టెస్టులు చేయించాలన్నారు. అంతకుముందు ఆయన ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం టీబీ పరీక్షలు ఎలా జరుగుతున్నాయనే విషయాలను అడిగి ల్యాబ్ టెక్నీషియన్‌కు పలు సూచనలు చేశారు. క్షయ నిర్ధారణ అయిన తర్వాత చికిత్స అనేది పూర్తిగా ఉచితమని, ఈ విషయంలో రోగులకు అవగాహన కల్పించేలా చూడాలన్నారు. ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిరంజన్, డాక్టర్ ఇర్ఫాన్, డిస్ట్రిక్ కోఆర్డినేటర్ శ్రావణ్‌కుమార్ ఉన్నారు.

In the Court of the Hon'ble Principal District Sessions Judge : Nellore

Tr. Crl.M.P.No. 344 / 2025

1. **Penubolu Lakshmi Prasanna**
2. **Sama Rama Krishnaiah**
3. **Soma Bhaskar**
4. **Soma Gopi** - Petitioners / Accusedrs

Vs

1. **The State S.H.O. Rural Police Station, Nellore.** - Respondents / Complainant
2. **Penubolu Karunakar** - Respondents / Defacto Complainant

Notice to 2nd Respondent

Penubolu Karunakar,
S/o **Chengalva Rayan,** R/o 5th Street, Nakka Gopal Nagar, Kotturu, Nellore Carporation SPSR Nellore District.

పై నెంబరు కేసులో పిటిషనరులు / ముద్దాయిలు మీపై Tr. Crl.M.P.No. 344 / 2025 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే19-6-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.ఎల్.వి. ప్రసాద్
ఎస్‌కె.గౌస్‌బాష
అడ్వకేట్స్, నెల్లూరు.

గ్రంథ పఠనం ఉపయోగకరం

ప్రజాశక్తి-కోవూరు

ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి గ్రంథ పఠనం చేయడం వల్ల వారికి ఎన్నో ఉపయోగాలున్నాయని, ఎంఇఒ-2 వై.చెంచు లక్ష్మమ్మ తెలిపారు. కోవూరులోని పచ్చిపాల శంకరరెడ్డి శాఖా గ్రంథాలయంలో శుక్రవారం వేసవి శిక్షణ శిబిరాలు ముగిశాయి. ఈ సందర్భంగా ఆటల పోటీలు, క్విజ్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథ పఠనం చేయడం అనేది ఒక కార్యక్రమంగా పెట్టుకోవాలన్నారు. గ్రంథాలయంలో మహనీయులు, చరిత్రకారులకు సంబంధించిన అనేక పుస్తకాలు ఉన్నాయని, వాటిని పూర్తిగా చదివి వారి చరిత్రలను ఆకళింపు చేసుకోవాలన్నారు. రిటైర్డ్ ఎంపిడిఒ జయరామయ్య మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణా శిబిరం సద్వినియోగం చేసుకున్న విద్యార్థులు క్రమం తప్పకుండా గ్రంథాలయానికి వచ్చి వారికి నచ్చిన పుస్తకాలు చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ జె.సురేంద్రరెడ్డి, ఉపాధ్యాయులు రంగారెడ్డి, ఉన్నారు.

'ఎన్‌ఎంఎంఎస్'కు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని నందవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఐదు మంది ఎన్‌ఎంఎంఎస్‌కు ఎంపికయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నేషనల్ మీన్స్ కంమెరిట్ స్కాలర్షిప్‌కు ఒకే పాఠశాల నుంచి ఐదు మంది విద్యార్థులు ఎంపిక కావడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆదర్శ పాఠశాలలో 8వ తరగతి చదువుతూ కే.సంజనా లాస్య, ఎంవి రోషిని, షేక్ సనా, ఎల్ ద్రాక్షాయిని, కే శివకృష్ణలు పరీక్ష రాసి ఎంపికయ్యారు. 8వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు రాసిన ఈ పరీక్షలో మెరిట్ సాధించిన వారికి ఇంటర్ పూర్తయ్యే వరకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందని ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ మెరిట్ స్కాలర్షిప్‌నకు ఎంపికైన విద్యార్థులకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

విద్యార్థులు ఎంపిక



ప్రజాశక్తి దుత్తలూరు : 2024-25 విద్యాసంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్ స్టార్ ప్రతిభా అవార్డ్స్‌కు దుత్తలూరు మండలం నుండి విశ్వతేజ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు పి.సన్విత, పి.మేఘన అను విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు విశ్వతేజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో ఉత్తమ భోదన క్రమశిక్షణ చెపుతున్న ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డ్స్‌కు ఎంపికైన విద్యార్థులకు 9వ తేదీన నెల్లూరులోని కస్తూర్బా కళాక్షేత్రంలో జరుగు అవార్డు ఫంక్షన్‌లో పాల్గొనాలని ప్రకటించారు. అవార్డు సాధించిన విద్యార్థులుకు రూ.20వేల నగదును అందజేస్తారని తెలియచేస్తూ విద్యార్థులు లుకు, వారి తల్లిదండ్రులుకు, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

In the Court of the Hon'ble Principal District Sessions Judge : Nellore

Tr. Crl.M.P.No. 342 / 2025

Penubolu Lakshmi Prasanna - Petitioner / Defacto Complainant

Vs

1. **The State S.H.O. Rural Police Station, Nellore.**
2. **Penubolu Karunakar**
3. **Penubolu Harish**
4. **Penubolu Lakshmi Kanthamma** - Respondents / Accusud

Notice

To,
R2. Penubolu Karunakar,
S/o **Chengalva Rayan,** R/o 5th Street, Nakka Gopal Nagar, Kotturu, Nellore Corporation, SPSR Nellore District.
R4. Penubolu Lakshmi Kanthamma,
S/o **Chengalva Rayan,** R/o 5th Street, Nakka Gopal Nagar, Kotturu, Nellore Corporation, SPSR Nellore District.

పై నెంబరు కేసులో Petitioner / Defactocomplinant మీపై Tr. Crl.M.P.No. 342 / 2025 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే19-6-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.ఎల్.వి. ప్రసాద్
ఎస్‌కె.గౌస్‌బాష
అడ్వకేట్స్, నెల్లూరు.

మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు, కందుకూరు

E.A.No.24/2025
E.P.No.51/2021

ఘట్టమనేని సింగయ్య,
మరియు ఇతరులు - DHRs

Vs

చిడిపోతు కొల్లపనాయుడు
మరియు ఇతరులు - JDRs

To,
JDR-7, **నర్రా కృష్ణమూర్తి,** తండ్రి **నర్రా సుబ్బయ్య,** వయస్సు 75 సం॥లు, మండలపువారి కొస్తాలు, కందుకూరు టౌన్ మరియు మండలం, పాత ప్రకాశం జిల్లా, ప్రస్తుతం నెల్లూరు జిల్లా.

పైన తెలిపిన పిటిషన్‌లో DHRs, JDRs లపై E.P. దాఖలు చేసియున్నారు. మరియు మీ హాజరు నిమిత్తమై **తేది: 16-6-2025** కి కోర్టు వారు వాయిదా వేసియున్నారు. కావున మీరు నేరుగా కానీ లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గానీ వాయిదా **తేది: 16-6-2025** న హాజరై మీ వాదనలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున కోర్టు వారు తీర్మానించెదరని తెలియజేయడమైనది.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వి.సులోచన
DHRs ల తరపు న్యాయవాది.